# బీఆర్ఎస్ హయాంలోనే గుర్తింపు



బోథ్ : మహిళలకు బతుకమ్మ చీరెలు అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్



ఇచ్చోడ(సిరికొండ) : మహిళలకు చీరెలు అందజేస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

● బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, అక్టోబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పండుగలకు గుర్తింపు వచ్చిందని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళలకు బతుకమ్మ చీరెలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అర్హులైన మహిళలకు గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం రూ .3 లక్షలు అందజేస్తుందన్నారు. అలాగే ఈ నెల 16న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో మహిళల కోసం గొప్ప వరాలు ప్రకటిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కే ప్ర శాంత్, బీ శ్రీధర్‌రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, ఏపీఎం మాధవ్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సీసీలు, వీవోఏలు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**సిరికొండలో ..**

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 5 : సిరికొండ మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, ఏపీవో సంతోశ్‌కుమార్ మహిళలకు బతుకమ్మ చీరెలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దీక్ష



దీక్షలో కూర్చున్న యువకులు

బోథ్, అక్టోబర్ 5: బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం 82వ రోజుకు చేరుకోగా పలువురు యువకులు దీక్షలో కూర్చున్నారు. వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీజేపీ నాయకులు దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్షల పరిశీలన



పరీక్షను పరిశీలిస్తున్న జీసీడీవో మెస్రం ఛాయా

ఇచ్చోడ, అక్టోబర్ 5 : మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను జీసీడీవో మెస్రం ఛాయా గురువారం సందర్శించారు. జిల్లాలో ప్రారంభమైన ఒకటి నుంచి పదో తరగతి వరకు ఎస్ఏ-1 పరీక్షను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు ఫైనల్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఈ పరీక్షలను శ్రద్ధగా రాయాలని, ఏమైనా సందేహాలుంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయుడు ఉత్తందాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుడిహత్నూర్, అక్టోబర్ 5 : మండలంలోని తోషం ఆశ్రమోన్నత పాఠశాలలోని ఆరుగురు విద్యార్థులు ఇటీవల జరిగిన జోనల్‌స్థాయి పోటీలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో జోనల్‌స్థాయి ఆశ్రమోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, చెస్, పరుగు పందెంతో పాటు వివిధ పోటీలు నిర్వహించారు. ఇందులో తోషం ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 32 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కనక అభిమాన్ తెలిపారు. వాలీబాల్‌లో పదో తరగతి విద్యార్థులు జంగు, మధూకర్, గణేశ్, కబడ్డీలో రాకేశ్, జీవన్, చెస్‌లో శంకర్ ప్రతిభ చూపడంతో హెచ్ఎం, తోటి ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## ఎనిమిది మంది అరెస్ట్

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 5 : పేకాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. సిరికొండ మండలం పొన్న ఎక్స్ రోడ్డు వద్ద దాబాలో పేకాడుతున్నారనే సమాచారం వచ్చింది. దీంతో బుధవారం రాత్రి పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.20,100 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎస్టీ జాబితాలో చేర్చాలి

ఇంద్రవెల్లి, అక్టోబర్ 5 : ఖైతి లబాన్ మధురాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు థాన్‌సింగ్ నాయక్ కోరారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై మధురా(లబాన్) సమాజ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఖైతి లబాన్ మధురా సమాజ్ నాయకులు బంతిలాల్, అమర్సింగ్, బిసన్‌సింగ్, చందానాయక్, రత్తి నాయక్, బద్దుసింగ్, గోపాల్‌సింగ్ పాల్గొన్నారు.

## ‘సీఎం బ్రేక్‌ఫాస్ట్’ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

● అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా



బోథ్‌లో మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

బోథ్, అక్టోబర్ 5: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రారంభించనున్న ‘సీఎం బ్రేక్ ఫాస్ట్’ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాలల్లోని విద్యార్థులకు నిత్యం బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలోని ఓ పాఠశాలలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఆవరణలో పచ్చదనాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రకృతి వనంలో 1000 మొక్కలు, కార్యాలయం ప్రధాన ద్వారానికి ఇరువైపులా గార్డెనింగ్ చూసి ఎంపీపీ తుల శ్రీనివాస్‌ను అభినందించారు. అనంతరం ఆవరణలో మొక్క నాటారు. ఆమె వెంట ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జగ్దేరావు, ఎంఈవో భూమారెడ్డి, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలును కలిసిన యువకులు



పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న యువకులు

గుడిహత్నూర్,అక్టోబర్ 5 : మండలంలోని వైజాపూర్‌లో గల కుమ్రం భీం యూత్ సభ్యులు హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కుమ్రం భీం యూత్ గ్రామాధ్యక్షుడు ఉర్మేత రజనీకాంత్, ఎం వెంకట్, చంద్రకాంత్, భరత్, రమేశ్, దశరథ్, కోటేశ్వర్, మోహన్ ఉన్నారు.

## మెనూ ప్రకారం భోజనం పెట్టాలి



మధ్యాహ్న భోజనానిన పరిశీలిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి

భీంపూర్, అక్టోబర్ 5: అంగన్‌వాడీలు,బడుల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే సూచించారు. భీంపూర్ , గోనా గ్రామాల్లోని అంగన్‌వాడీ , పాఠశాలలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం రేంగన్‌గూడ , ఖైరీగూడలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. చట్టాలపై ఉపాధ్యాయులు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఆమె వంట స్థానిక ఉపాధ్యాయులు ,అంగన్‌వాడీ కార్యకర్తలు , సర్పంచ్‌లు, గ్రామస్తులు ఉన్నారు.

## పారిశుధ్య పనులు

భీంపూర్, అక్టోబర్ 5: భీంపూర్, కరంజి (టీ) గ్రామాల్లో గురువారం పరిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలు శుభ్రం చేసి మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బయోలార్వా వేశారు. సర్పంచ్‌లు మడావి లింబాజీ , జీ స్వాతిక , కార్యదర్శులు నితిన్, సాయినందన పరిశీలించారు. అలాగే ఉపకేంద్రాల సిబ్బంది శుభ్రతపై అవగాహన కల్పించారు.

## గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలి



ర్యాలీ తీస్తున్న అధికారులు,విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

నార్నూర్,అక్టోబర్ 5 : గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలని ఎంపీడీవో కావల రమేశ్ అన్నారు. ‘నీతిఆయోగ్’ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో సంకల్ప సప్తహ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. ఏడు రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. మండలాన్ని అన్నిరంగాల్లో ముందుండేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, ఉప సర్పంచ్ విష్ణుఫడ్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు చెక్కుల అందజేత

భీంపూర్,అక్టోబర్5 : మండలంలోని ఇందూర్‌పల్లి గ్రామానికి చెందిన రైతు ఆత్రం గులాబ్, భగవాన్‌పురాకు చెందిన మెస్రం షెకావత్ ఎడ్లు గతంలో పులి దాడిలో మృతి చెందాయి. దీంతో బాధిత రైతులకు గురువారం ఎఫ్ఎస్‌వోలు గులాబ్, అహ్మద్‌ఖాన్, ఎఫ్‌బీవో శరత్‌రెడ్డి రూ. 6 వేల చొప్పున చెక్కులు అందజేశారు. వారి వెంట సర్పంచ్‌లు టేకాం దాదారావు, రూప ,యశ్వంత్ తదితరులు ఉన్నారు.



ఇందూర్‌పల్లిలో చెక్కులు అందజేస్తున్న అధికారులు

## రైతులు ఆధార్ నవీకరణ చేసుకోవాలి

బేల, అక్టోబర్ 5 : పత్తిని సీసీఐకి కనీస మద్దతు ధరకు విక్రయించేందుకు రైతులు తమ ఆధార్ కార్డును నవీకరించుకోవాలని జైనథ్ ,బేల మార్కెట్ కమిటీ కార్యదర్శి కాంబ్లే మధూకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కేంద్రంలో ఆధార్ నిర్ధారణ్ , అనుసంధానం చేసిన ఫోన్ నంబర్, వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతా సంఖ్య సరిగా ఉంటేనే సీసీఐ కొనుగోలు చేస్తుందని పేర్కొన్నానరు. లేకుంటే పత్తి పంటను సీసీఐ కొనుగోలు చేయదని తెలిపారు.